విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA


Telangana | సంపుటి: 1, సంచిక: 177 | volume: 1, Issue:177 | ఆదివారం 25 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## హైపర్‌సోనిక్ యుగానికి భారత రక్షణ కవచం



**న్యూఢిల్లీ:**భవిష్యత్ యుద్ధాల స్వరూపం పూర్తిగా మారుతున్న తరుణంలో, భారత్ తన రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. రెండు వేల ఇరవై ఆరు జనవరిలోనే మూడో దశ బాలిస్టిక్ క్షిపణి నిరోధక వ్యవస్థపై అధికారికంగా పనులు ప్రారంభమయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వెల్లడించింది. ఇది ఇప్పటికే ఉన్న వ్యవస్థలకు కొనసాగింపు కాదుడ పూర్తిగా కొత్తగా రూపకల్పన చేసిన అధునాతన రక్షణ కవచం. ఈ కొత్త వ్యవస్థలో రెండు ప్రత్యేక రక్షణ మార్గాలను ఒకేసారి అభివృద్ధి చేస్తున్నారు. ఒకటి హైపర్‌సోనిక్ క్షిపణుల ముప్పును ఎదుర్కొనే అధునాతన నిరోధక వ్యవస్థ. రెండోది దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకునే శక్తివంతమైన రక్షణ వ్యవస్థ. ఇవి ఇప్పటివరకు అభివృద్ధి చేసిన పాత తరహా క్షిపణి నిరోధక నమూనాలకు మించిన సాంకేతిక స్థాయిలో రూపొందుతున్నాయని రక్షణ వర్గాలు చెబుతున్నాయి. మూడో దశ క్షిపణి నిరోధక వ్యవస్థకు సంబంధించిన తొలి పరీక్షలు రెండు వేల ముప్పై దశక ప్రారంభంలో నిర్వహించాలన్న లక్ష్యంతో పరిశోధనలు కొనసాగుతున్నాయి. వేగం, ఎత్తు, దిశలను క్షణాల్లో మార్చగల హైపర్‌సోనిక్ ఆయుధాల నేపథ్యంలో, భారత్ రాబోయే యుద్ధాలకే ఇప్పుడే సిద్ధమవుతున్నట్టు ఈ ప్రాజెక్ట్ స్పష్టం చేస్తోంది. దేశ రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ డీఆర్డీఓ నేతృత్వంలో సాగుతున్న ఈ కార్యక్రమం, భారత్ రక్షణ విధానంలో ఆధారపడే స్థితి నుంచి స్వయం సమృద్ధి దిశగా సాగుతున్న ప్రయాణానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతిఘాతం మాత్రమే శక్తి కాదని, ఎప్పటికీ అసురక్షితంగా మారకుండా ఉండే సామర్థ్యమే నిజమైన బలమన్న దృక్పథంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నట్టు ప్రధాని మోదీ స్పష్టం చేస్తున్నారని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సి 295తో భారత రక్షణ రంగంలో
# కొత్త యుగం



**వడోదరా:**భారత రక్షణ రంగంలో చారిత్రక మలుపుగా నిలిచే పరిణామం చోటుచేసుకోనుంది. 'మేడ్ ఇన్ ఇండియా'లో తొలి సైనిక రవాణా విమానంగా సి-295 2026 సెప్టెంబర్ నాటికి గుజరాత్‌లోని వడోదరా నుంచి రోల్‌అవుట్ కానుంది. ఇది కేవలం ఒక విమానం తయారీ కాదుడ భారత్‌ను రక్షణ కొనుగోలుదారుని స్థాయి నుంచి గ్లోబల్ డిఫెన్స్ భాగస్వామిగా మార్చే వ్యూహాత్మక అడుగు. దశాబ్దాలుగా సైనిక రవాణా విమానాల విషయంలో దిగుమతులపై ఆధారపడిన భారత్, తొలిసారి దేశీయంగా భారీ స్థాయిలో తయారీకి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు టెక్నాలజీ బదిలీ లేకుండా, పూర్తిస్థాయి తయారీ జరగని పరిస్థితి నుంచి భారత్ బయటపడుతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్లోబల్ ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌లో భారత్ శాశ్వతంగా స్థానం సంపాదిస్తోంది. పర్వత ప్రాంతాలు, దీవులు, సముద్ర పరిధుల్లో వేగవంతమైన సైనిక మోహరింపుకు గాలి మార్గ రవాణా కీలకంగా మారుతున్న తరుణంలో, స్వదేశీంగా విమానాలను తయారు చేయడం, నిర్వహించడం భారత్ నిరోధక శక్తిని మరింత బలపరుస్తుంది. సరఫరా అంతరాయాలను ఆయుధంగా మార్చే పొరుగుదేశాల వ్యూహాలకు ఇది గట్టి సమాధానంగా నిలవనుంది. ముఖ్యంగా పాకిస్థాన్ వంటి దేశాలతో ఉన్న భౌగోళిక సవాళ్ల నేపథ్యంలో ఈ సామర్థ్యం వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎయిర్‌బస్ భాగస్వామ్యంతో తయారవుతున్న సి-295 విమానం, అసెంబ్లీ స్థాయి నుంచి సార్వభౌమ తయారీ సామర్థ్యానికి భారత్ అడుగుపెట్టిన సంకేతం. ఆధారపడే స్థితి నుంచి ప్రభావాన్ని సృష్టించే స్థాయికి చేరుతున్న భారత రక్షణ రంగానికి ఇది మైలురాయిగా నిలవనుంది.

## ఆడ బిడ్డ పుట్టిందన్న కోపంతో కోడలిపై పెట్రోల్ పోసి నిప్పు



**ఒడిశా:**ఆడపిల్లకు జన్మనిచ్చిందన్న కారణంతో మామ అత్యంత కిరాతకానికి పాల్పడ్డ ఘటన ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో కలకలం రేపింది. నిద్రిస్తున్న కోడలిపై, ఆమె పసికందుపై పెట్రోల్ పోసి సజీవ దహనానికి యత్నించాడు. అయితే అప్రమత్తమైన ఆ మహిళ తన నవజాత శిశువుతో కలిసి మంటల నుంచి తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. దమర్‌పూర్ గ్రామానికి చెందిన సుశాంత్ రాయ్‌కు, నిశ్చింతకోయిలి బలిపాడు గ్రామానికి చెందిన సుస్మితకు ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. సుశాంత్‌కు గత వివాహం ద్వారా ఇప్పటికే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల సుస్మిత మరో ఆడపిల్లకు జన్మనివ్వడం కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంపై ఆగ్రహించిన 75 ఏళ్ల మామ ప్రఫుల్లా రాయ్, సమీప గ్రామం నుంచి పెట్రోల్ తెచ్చి రాత్రివేళ బిడ్డతో కలిసి మంచంపై నిద్రిస్తున్న సుస్మితపై పోసి నిప్పంటించాడు. అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో మేల్కొన్న సుస్మిత, తన పసికందును ఎత్తుకుని ఇంటి నుంచి బయటకు పరుగెత్తి ప్రాణాలు కాపాడుకుంది. అనంతరం ఆ రాత్రంతా బిడ్డతో కలిసి బయటే గడిపినట్లు వెల్లడైంది. మంటల్లో ఇంట్లోని వస్తువులన్నీ పూర్తిగా కాలిపోయాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి సుస్మితను భర్త, మామ వేధిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. తల్లీ□బిడ్డను సజీవ దహనానికి యత్నించిన మామ ప్రఫుల్లా రాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ ఇన్చార్జిల నియామకం

**హైదరాబాద్:**రానున్న మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రత్యేక ఎన్నికల సమన్వయకర్తలను నియమిస్తూ కేటీఆర్ అధికారికంగా జాబితాను విడుదల చేశారు. ఈ నియామకాలతో పార్టీ ఎన్నికల వ్యూహానికి స్పష్టమైన రూపురేఖలు సిద్ధమయ్యాయి. ఈ నియామకాలలో భాగంగా ప్రతి మున్సిపాలిటీకి ఒక సీనియర్ నాయకుడిని ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను ఏకం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం ఈ సమన్వయకర్తల ప్రధాన బాధ్యతగా ఉంటుంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు వీరు ఆయా మున్సిపాలిటీల్లో నిరంతరం అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఈ సమన్వయకర్తలు ముఖ్య పాత్ర పోషించనున్నారు. స్థానిక నాయకత్వంతో విస్తృతంగా చర్చించి, గెలుపు సాధించే సామర్థ్యం ఉన్న అభ్యర్థులను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్టానానికి సమర్పిస్తారు. అలాగే పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను కూడా వీరు పర్యవేక్షిస్తారు. ఎన్నికల సరళి, గ్రౌండ్ రిపోర్టులను నిరంతరం తెలంగాణ భవన్లోని పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కట్టుబాటుతో పనిచేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.



## ధరణి అక్రమాలన్నీ త్వరలో బయటపెడతాం



- సిద్దిపేట, సిరిసిల్లలో ఫోరెన్సిక్ ఆడిట్‌తో అక్రమాల గుర్తింపు...
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్...
- ధరణి లోసుగుల వల్లే రిజిస్ట్రేషన్ అవకతవకలు...
- మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన...

**హైదరాబాద్, జనవరి 24 :**ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని జరిగిన అక్రమాలన్నింటినీ త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌లోని లోసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కాజేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్మును దారి మళ్లించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను కుట్రపూరితంగా ప్రవేశపెట్టడం వల్లే అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని మంత్రి విమర్శించారు. దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించామని తెలిపారు. ఈ ఆడిట్‌లో అనేక అవినీతి వ్యవహారాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ నివేదిక ఆధారంగా మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ చేపడతామని ప్రకటించారు.

## శ్రీనగర్ దాల్‌గేట్‌లో గెస్ట్‌హౌస్‌కు భారీ అగ్నిప్రమాదం



**శ్రీనగర్:**శ్రీనగర్‌లోని దాల్‌గేట్ తీరాన ఉన్న గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక దళ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ కమాండ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, 'దాల్ ఫాగ్' అనే మూడు అంతస్తుల గెస్ట్‌హౌస్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. అగ్నిప్రమాదం కారణంగా భవనానికి భారీగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. అగ్నిమాపక సిబ్బంది తక్కువ సమయంలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చారని అధికారులు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తేలినప్పటికీ, పూర్తి స్థాయిలో అగ్నిప్రమాదానికి గల కారణాలపై ఇంకా విచారణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఒకరికి గాయాలైనట్టు నిర్ధారణ కాగా, పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. అదేవిధంగా, అక్కడ ఎలాంటి మృతదేహాలు లేదా ఇతర మండే పదార్థాలు ఉన్నాయా అనే అంశాలపై ప్రత్యేక డాగ్ స్క్వాడ్ టీం ద్వారా పరిశీలన చేపట్టనున్నట్లు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అధికారులు తెలిపారు.

## సింగరేణి సైట్ విజిట్ నిబంధన కొత్తది కాదు: భట్టి విక్రమార్క స్పష్టం



**హైదరాబాద్:**సింగరేణి కాలరీస్ కంపెనీలో అమలవుతున్న సైట్ విజిట్ నిబంధనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఈ నిబంధన సింగరేణిలో మాత్రమే ఉందన్నది, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా ప్రవేశపెట్టిందన్నది పూర్తిగా అవాస్తవమని ఆయన తేల్చి చెప్పారు. సింగరేణిలో సైట్ విజిట్ విధానం 2018 నుంచే అమల్లో ఉందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థ సీఎంపీడీఐఎల్ సూచించిన టెండర్ నిబంధనల మేరకు అప్పటి నుంచే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా తన వద్ద ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరహా సైట్ విజిట్ నిబంధనలు దేశవ్యాప్తంగా అనేక ప్రముఖ సంస్థల్లో ఎన్నేళ్లుగా అమల్లో ఉన్నాయని భట్టి వివరించారు. ఎన్ఎండీసీ, ఐఐటీలు, ఐఐఎంలు, డిఫెన్స్, ఫైనాన్స్ విభాగాలు, గుజరాత్ ప్రభుత్వ రంగ సంస్థలు సహా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ఈ విధానం సాధారణ ప్రక్రియగా కొనసాగుతోందని తెలిపారు. సత్యాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించిన భట్టి విక్రమార్క, వాస్తవాలను పరిశీలించకుండా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఆధారాలతోనే తాను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నానని, నిజాలను ప్రజల ముందు ఉంచడమే తమ బాధ్యతని ఆయన స్పష్టం చేశారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత



**వేములవాడ, జనవరి - 24 (మన వార్త)**ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో వేములవాడ పట్టణంలో అరైవ్.. అలైవ్.. అలెర్ట్, రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2కే వాకథాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం పై విద్యార్థులు డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్.. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంతో జరిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శన ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. హొ2కే వాకథాన్ ను ప్రభుత్వ విప్, చొప్పదండి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ జెండా ప్రారంభించారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్ట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మైదానం వరకు ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహనదారుడు నో ఓవర్ స్పీడ్, నో డ్రంక్ అండ్ డ్రైవ్ నో హెల్మెట్.. నో డ్రైవ్.. నో ఫోన్.. నో డ్రైవ్.. నో ఓవర్ లోడు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ట్రాఫిక్ రూల్స్ మీ కోసం.. మీ కుటుంబం కోసం పాటించాలని పిలుపునిచ్చారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాల్లో ఇబ్బంది పడేది ద్విచక్రవాహన దారులేనని తెలిపారు. వారి సంరక్షణ కోసం నో హెల్మెట్ .. నో పెట్రోల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ నెల మొత్తం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే మండేపల్లి డ్రైవింగ్ స్కూల్ ఆవరణలో, వేములవాడలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని గుర్తు చేసారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బీ, పీఆర్ శాఖలతో రోడ్ సేఫ్టీ మీటింగ్ లు పెడుతున్నామని, బ్లాక్ స్పాట్స్ గుర్తిస్తూ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2024 సంవత్సరంలోహొ292, 2025 సంవత్సరంలోహొ262హొప్రమాదాలు జరిగాయని వెల్లడించారు. రోడ్డు ఆక్సిడెంట్హొఫ్రీ గా జిల్లాను చేద్దామని పేర్కొన్నారు. దీనిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని పిలుపు నిచ్చారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తీసువెళ్ళవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో బాదితులను గోల్డెన్ హావర్ (మొదటి గంటలో) దవాఖానకు తరలించి, ప్రాణాలు కాపాడే వారికీ రహవీర్ కింద రూ. 25 వేల ఆర్థిక సహయం అందిస్తామని తెలిపారు. రోడ్ సేఫ్టీ అంటే లైఫ్ సేఫ్టీ..రోడ్ సేఫ్టీ అంటే లైఫ్ సేఫ్టీ అని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. జిల్లలో గత ఏడాదిహొ317హొఆక్సిడెంట్స్ 82హొమంది చనిపోయారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ముఖ్యంగా ఓవర్ స్పీడ్,హొడ్రంక్ అండ్ డ్రైవ్ హొఅవుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడంతో తలకు దెబ్బ తగిలి బ్రెయిన్ డ్యామేజ్ అవుతుందని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మీ భద్రత.. మీ బాధ్యత అందరి రక్షణ అని తెలిపారు. బోర్డర్ లో సైనికులకంటే ఎక్కువ..ప్రతి ఏడాది మన దేశంలో బోర్డర్ లో సైనికుల కంటే ఎక్కువ మంది చనిపోతున్నారని వేములవాడ ఏఎస్పీ ఐపీఎస్ రుత్విక్ సాయి తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసే ద్వి చక్ర వాహనదారులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని వివరించారు. రోడ్డు ప్రమాదాలు.. నియంత్రణ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక్కడ చూసిన విషయాలు ప్రతి ఒక్కరు తమ ఇంట్లో చర్చించాలని, రోడ్డు ప్రమాదాల నివారణలో పలు పంచుకోవాలని కోరారు. ప్రమాదాలకు గురైన వాహనాల ప్రదర్శన ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో గురైన వాహనాలను ప్రదర్శనగా పెట్టారు. ఏ ఏ కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరిగాయో వివరించారు. అలాగే రోడ్డు ప్రమదాలతో వీడిన పడిన కుటుంభ సబ్యులతో మాట్లాడించారు. ఈ సందర్భంగా అందరితో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఐపీఎస్ రుత్విక్ సాయి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మన్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పోరులో సత్తాచాటుదాం

**మధిర మున్సిపాలిటీ 13,17,18 వార్డుల్లో ముస్లిం ఐక్య సంఘం స్వతంత్రగా పోటీ.....**
**ముస్లిం ఐక్య సంఘం మద్దతు దారుల ఘన విజయానికి సంఘం నేతలు కృషిచేయాలి.....**
**త్వరలో అభ్యర్థులను ప్రకటిస్తాం.....**
**తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్.....**

**మధిర, జనవరి 24( మన వార్త )**త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం స్వతంత్ర అభ్యర్థులు సత్తా చాటేందుకు సిద్ధం కావాలని,సంఘం మద్దతుదారులకు ఘన విజయాన్ని



అందించేందుకు ముస్లిం ఐక్య సంఘం శ్రేణులు కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ పిలుపునిచ్చారు. శనివారం సంఘం ముఖ్య నేతల సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ,త్వరలో జరగనున్న మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో 13,17,18 వార్డుల్లో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం తరపున స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలుపుతామని తెలిపారు. మూడు వార్డుల్లో అభ్యర్థులను ఎంపిక చేసామని త్వరలో వారి పేర్లు ప్రకటిస్తామని అన్నారు. ఇప్పటికే కొన్ని రాజకీయ పార్టీలు తమను సంప్రదిస్తున్నాయని స్థానిక పరిస్థితులు బలాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు సేవలందించే అభ్యర్థులను ఎంపిక చేసి మద్దతు తెలుపుతామని అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ గౌసుద్దీన్,సయ్యద్ రషీద్, మహమ్మద్ రియాజ్ మొహమ్మద్ నబీ , షేక్ జాఫర్, వాలే అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేనేత ఋణ మాఫీ



**సిద్దిపేట జిల్లా, జనవరి 24, మన వార్త ప్రతినిధి** చేనేత కార్మికులు వృత్తికి సంబంధించి మూలదనం నిమిత్తం వివిధ బ్యాంకుల ద్వారా 1 ఏప్రిల్ 2017 నుండి, 31మర్చి 2024 వరకు తీసుకున్న ఋణాలని రాష్ట్ర ప్రభుత్వం చేనేత ఋణ మాఫీ పథకం ద్వారా చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేసింది. ఈ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో మొత్తం (7) మంది చేనేత కార్మికులకు రూ 5.00 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసి చేనేత కార్మికుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని చేనేత జౌలి శాఖ జిల్లా సహాయ సంచాలకుఎం. సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సీతపురం ఏకలవ్య పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం, దుమ్ముగూడెం రూరల్, జనవరి 24. ( మన వార్త ప్రతినిధి).**బాలికల హక్కులు, వారి ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సీతపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, బాలల సంక్షేమ సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎఫర్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విజయ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ 44 గ్రామాలలో పనిచేస్తూ ముఖ్యంగా ఆరోగ్యం, పౌష్టికాహార అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో, పౌష్టికాహారం కూడా అంతే అవసరమని చెప్పారు. చదువు, పోషణ రెండూ సమన్వయంగా ఉన్నప్పుడే బాలికల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ జ్యోతి మాట్లాడుతూ బాలికల హక్కుల్లో ముఖ్యమైనది జీవించే హక్కు అని పేర్కొన్నారు. అంగనవాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బాలికలు విద్యతో పాటు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, క్రమపద్ధతిలో శ్రమిస్తే దేశ భవిష్యత్తుకు కీలక పాత్ర పోషించగలరని ఆకాంక్షించారు. బాలికలకు రక్షణ పొందే హక్కు ఎంతో ముఖ్యమని, వారి ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల కుటుంబం, సమాజం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కట్టుపల్లి అంబేద్కర్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాలల హక్కులు, సమానత్వం, సమాన అవకాశాలపై అవగాహన కల్పించారు. బాలికలకు బాల్యం నుంచే సమాన అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో ముందుకు సాగగలరన్నారు. బాలికల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, స్కూల్ డ్రాప్అవుట్లు, బాధిత పిల్లల సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల చదువు, ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలికలను చదివించడం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజాభివృద్ధికి కూడా ఎంతో మేలు చేస్తుందని అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా వక్తలు బాలికల ప్రాధాన్యత, వారి హక్కులు, భద్రత, విద్య, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.సుబ్బారావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కట్టుపల్లి అంబేద్కర్, సీడీపీఓ జ్యోతి, ఎఫర్ట్ పీడీ కె.విజయ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షహానా, పాఠశాల ప్రిన్సిపల్ విజయేందర్ సింగ్, ఉపాధ్యాయులు సురేఖ, అషిత, నాగశ్రీ, ఎఫర్ట్ సిబ్బంది సురేష్, టి.ఎస్.ఎస్.సుబ్రహ్మణ్యం ఎం.శ్రీనివాసరావు, గోపి, నరసింహ, లీలా, లావణ్యతో పాటు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మేడారం జాతరకు భద్రాచలం పాల్వంచ నుంచి ప్రత్యేక బస్సులు



**భద్రాచలం, జనవరి 24. ( మన వార్త ప్రతినిధి).**ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకొని టీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. 25వ తేదీ ఆదివారం నుంచే ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పాల్వంచ బస్టాండ్తో పాటు భద్రాచలం బస్టాండ్ నుంచీ మేడారంకు ఈ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు. భద్రాచలం నుంచి మేడారం వరకు ఫుల్ టికెట్ ధర రూ.300, హాఫ్ టికెట్ రూ.150 కాగా, పాల్వంచ నుంచి ఫుల్ టికెట్ రూ.310, హాఫ్ టికెట్ రూ.170గా నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా 50 మంది ప్రయాణికులు ఉన్నట్లయితే వారి ఇంటి వద్ద నుంచే మేడారంకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసే సౌకర్యం కూడా ఉందని పేర్కొన్నారు. భద్రాచలం, పాల్వంచ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9505198590, 930612253, 9553990399, 9885148415 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రజా ప్రతినిధులు జీతాలు తీసుకోవద్దు అన్న బాల్ థాక్రే



**శివ సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 24**ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు సేవకులుగా వారి జీవితాలను ప్రజలకు అంకితం చేసి నిస్వార్థంగా సేవ చేయాలని వారికి జీతాలు , పెన్షన్లు తీసుకోవడం నా దృష్టిలో తప్పుగా భావిస్తానని బాలసాహెబ్ బాల్ థాక్రే శివసేన జాతీయ సమావేశాలలో తన ప్రసంగంలో చెప్పే వాడని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున స్థానిక బస్టాండు ఆవరణలో బాలసాహెబ్ బాల్ థాక్రే పుట్టినరోజు సందర్భగా మూడు రోజుల ముగింపు కార్యక్రమంలో యువకులతో కలిసి ప్రయనికులకు పండ్ల పంపిణి చేయడం జరిగింది. వారి నుద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు కూడ పెన్షన్లు , జీతాలు , గౌరవ వేతనం తీసుకోవడం ఇష్టలేదని , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు మహారాష్ట్ర అసెంబ్లీలో 1998 సంవత్సరంలో జీతం , టి.ఎ , డి.ఎ.లు పెంచాలని అనడం శివసేన పార్టీ వ్యతి రేకిస్తున్నదని ఆనాడే బాల సాహెబ్ బాల్ థాక్రే తన అభిప్రాయం వెలిబుచ్చినట్లు పూస శ్రీనివాస్ ఆరోజుని పునర్ స్మరించుకోవలని అన్నారు. గ్రామస్థాయి నుండి పార్లమెంటు సభ్యుల వరకు అందరు ప్రజా సేవకులే , ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైతే దేశంలో అవినీతి ఉండదని ఆనాడే దేశంలో ఎలాంటి దేశ వ్యతిరేకులు కూడ ఉండరని శివ సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ తెలిపారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుంది



**మాజీ జడ్పీటీసీ నాగం కుమార్...**
**చందుర్తి జనవరి 24,మన వార్త.**చందుర్తి మండలం సనుగుల గ్రామ క్రీడాకారులను చందుర్తి మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ శనివారం కలిసారు. క్రీడల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో యువతకు టీ షర్టులు, బ్యాట్ బల్ల ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చందుర్తి మండల మినీ క్రీడాస్థలం ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. గ్రామానికి చెందిన వేణు క్రీడాకారులకు క్రీడా దుస్తులు, చిరంజీవి బ్యాట్ కిట్టు,వార్డు సభ్యులు సాయి షిల్డ్ ల ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య అనిల్, ఉప సర్పంచ్ స్వామి నాయకులు ఎగోలపు శ్రీనివాస్, నాగరాజు, ఎగోలపు అంజయ్యలు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం మార్కెట్ సమీపంలో విద్యుత్ దీపం ఏర్పాటు చేయాలని

### నర్ల సురేష్‌కు స్థానికుల వినతి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 24 మన వార్త :**మచ్చ బొల్లారం మార్కెట్ సమీపంలో ఇటీవల ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ స్తంభానికి ఇప్పటివరకు విద్యుత్ దీపం అమర్చకపోవడంతో




స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సామాజిక సేవలో డాక్టరేట్ గ్రహీత, సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ నర్ల సురేష్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభానికి చాలా రోజులుగా లైట్ లేకపోవడంతో సాయంత్రం చీకటి పడగానే ఆ మార్గం మొత్తం అంధకారంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆ దారిలో నిత్యం రాకపోకలు సాగించే బాటసారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. మార్కెట్‌కు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడానికి వచ్చే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు చీకటి కారణంగా భయాందోళనలకు లోనవుతున్నారని చెప్పారు. అంతేకాకుండా రాత్రి వేళ ఆ ప్రాంతంలో తాగుబోతులు గుమిగూడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, దీంతో మహిళల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని స్థానిక మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులను పలుమార్లు సంప్రదించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోయారు. కనీసం ఒక విద్యుత్ దీపం ఏర్పాటు చేస్తే ప్రాంతంలో భద్రత పెరుగుతుందని, రాత్రి వేళ ప్రమాదాలు తగ్గుతాయని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో అయినా నూతన విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ నర్ల సురేష్‌ను స్థానికులు హృదయపూర్వకంగా కోరారు. స్థానికుల విజ్ఞప్తికి స్పందించిన డాక్టర్ నర్ల సురేష్ మానవతా దృక్పథంతో మాట్లాడుతూ, ప్రజల భద్రత తనకు అత్యంత ప్రాధాన్యమని, మహిళలు మరియు బాటసారులు ఇబ్బంది పడకుండా తన సేవా సమితి ద్వారా త్వరలోనే నూతన విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలోని చిన్న సమస్యలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, వాటిని ముందే గుర్తించి పరిష్కరించడమే నిజమైన సేవ అని ఆయన పేర్కొన్నారు. స్థానికుల సమస్యకు వెంటనే స్పందించిన డాక్టర్ నర్ల సురేష్‌ను కాలనీ వాసులు ఈ సందర్భంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వ్యక్తిగా డాక్టర్ నర్ల సురేష్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారని స్థానికులు పేర్కొన్నారు.

## అల్వాల్‌లో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం...



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 24 మన వార్త:** రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు ఏసీపీ ట్రాఫిక్ – బేగంపేట నాయకత్వంలో అల్వాల్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "ARRIVE and ALIVE" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం తొమ్మిదవ రోజుకు చేరుకున్న సందర్భంగా, అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన ఆలయాల ప్రాంతాలను కవర్ చేస్తూ, ఆలయాలకు వచ్చే భక్తులు మరియు సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్ వినియోగించకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించకపోవడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, పాదచారులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమం ద్వారా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి సీటుబెల్ట్ వినియోగించాలి మద్యం సేవించి వాహనం నడపరాదు మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయరాదు ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్ మార్కింగ్స్‌ను తప్పనిసరిగా పాటించాలి అనే అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో




అల్వాల్ లో అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఆలయాలకు వచ్చిన భక్తులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్ సేఫ్టీపై తమ మద్దతును తెలిపారు. ఈ అవగాహన రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పోలీసులు ప్రజలకు వివరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ కుటుంబ సభ్యులను సురక్షితంగా ఉంచడమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ అల్వాల్ పోలీస్ స్టేషన్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చని, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందుతుండటంతో,నినాదం ప్రతి ఒక్కరి జీవితంలో అమలవ్వాలని స్థానికులు ఆకాంక్షించారు.

## గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సి.ఆర్.పి.ఎఫ్

### 81వ బెటాలియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

**భద్రాద్రి కొత్తగూడెం, సత్యనారాయణపురం, జనవరి 24. ( మన వార్త ప్రతినిధి).**గణతంత్ర



దినోత్సవాన్ని (జనవరి 26) పురస్కరించుకుని సి.ఆర్.పి.ఎఫ్ 81వ బెటాలియన్ ఆధ్వర్యంలో సత్యనారాయణపురం ప్రాథమిక పాఠశాలలో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి 81వ బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశ చరిత్రలోని ప్రాముఖ్యతను, భారత రాజ్యాంగ విలువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాజా సింగ్ తోమర్, డాక్టర్ ఫైజీ, డాక్టర్ దామోదర్ సింగ్, ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ సింగ్‌తో పాటు ఇతర సి.ఆర్.పి.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.

# భక్తుల సేవలో రాధా టీఎంటి స్టీల్

**-మేడారం జాతరలో ఉచిత మినరల్ వాటర్ పంపిణి..**

**-కేంద్రంన్ని ప్రారంభించిన ములుగు జిల్లా డి.పి.ఓ.కొండా వెంకయ్య,మంత్రి సీతక్క..**

**తాడ్వాయి జనవరి 24 మనవార్త** మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాధా టీఎంటి స్టీల్ సంస్థ గత మూడు జాతరల నుంచీ నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కంపెనీ ఎండీ శ్రీ సుమన్ సరాఫ్,డైరెక్టర్ అక్షత్ సరాఫ్



తెలిపారు. అదే విధముగా జనవరి 24 శనివారం రోజున మేడారంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ములుగు జిల్లా డీపీఓ కొండా వెంకయ్య , పలువురు ప్రజాప్రతినిధులు,కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా సుమన్ సరాఫ్ మాట్లాడుతూ, ఆసియా ఖండం నలుమూలల నుంచీ లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతరలో భక్తుల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో ఉచిత మినరల్ వాటర్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి 24 తేది నుంచి ఫిబ్రవరి 1, 2026 వరకు ఈ కేంద్రం ద్వారా భక్తులకు ఉచితంగా మినరల్ వాటర్ అందజేస్తామని చెప్పారు. అలాగే మేడారం ప్రాంతంతో పాటు జాతరకు వచ్చే ప్రధాన మార్గాలు, కీలక ప్రదేశాల్లో భక్తులకు అవగాహన కల్పించే బోర్డులను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థగా,సమాజ సేవలో భాగస్వామ్యం కావడం తమ బాధ్యతగా భావిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జీఎం వీరేష్‌కుమార్, ఏజీఎం నరేష్‌గౌడ్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్, కంపెనీ డీలర్ గంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తండా గ్రామ పంచాయతీకి అభివృద్ధి పనులు చేపిస్తా అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 24** సిరికొండ మండలం సర్పంచ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి మలావత్ శోభ (జీవన్ నాయక్)గారు గౌ"నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి సార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, తమ గ్రామపంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్య, రోడ్డు సమస్య, దేవాలయ అభివృద్ధితో పాటు వివిధ సదుపాయాల అభివృద్ధి పనులకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి , గ్రామ ఉప సర్పంచ్ బాదావత్ గేని(రాంచందర్), వార్డ్ సభ్యులు మెగావత్ రావుజి, మలావత్ మోహన్, సభావాత్ భోజ్య మరియు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి సూర వైన్స్ ముందు పోలీసుల హల్చల్




**-లైసెన్స్ ఉన్న పోలీసుల హడావిడి...! సూర వద్ద కలకలం...**

**ఎల్కతుర్తి జనవరి 24 మనవార్త ప్రతినిధి**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూర వైన్స్ ముందు పోలీసులు హల్చల్ సృష్టించారు. వైన్స్‌కు సంబంధించి అవసరమైన పరిమిషన్లు ఉన్నాయా లేదా అన్నది స్పష్టత లేకుండానే పోలీసులు వైన్స్ ముందు వచ్చి ఫోటోలు, వీడియోలు తీసినట్లు సమాచారం. వైన్స్ యాజమాన్యం ప్రకారం చట్టబద్ధంగా లైసెన్స్‌తో వైన్స్ నిర్వహిస్తున్నప్పటికీ, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీసులు ఫోటోలు తీసుకుంటూ అనవసర హడావుడి చేయడం వల్ల స్థానికుల్లో గందరగోళం నెలకొంది. ఫోటోలు తీసే విధానం కూడా కావాలనే సమస్యగా చూపించేలా ఉన్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనతో వైన్స్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు అయోమయంలో పడగా, సంబంధిత అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. చట్ట ప్రకారం తనిఖీలు చేయాల్సి ఉన్నా, పరిమితులు దాటి వ్యవహరించకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వసంత పంచమి వేడుకల్లో చిన్నారుల అక్షరారంభం...



**-వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్లో ఆధ్యాత్మిక సందడి...**

**ఇల్లంతకుంట జనవరి 24 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కేరళ మోడల్ స్కూల్లో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం అక్షరాభ్యాసాలు,సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు విద్యాభ్యాసానికి తొలి అడుగు వేశారు. సరస్వతి దేవి పూజల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాభ్యాసానికి అక్షరాభ్యాసమే బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ మున్సిపాలిటీకి స్వాగతం తోరణం

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...**

**మంచిర్యాల, జనవరి 24 (మన వార్త ప్రతినిధి):**చెన్నూర్ మున్సిపాలిటీ ప్రవేశ ప్రాంతం వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేయడం




జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో చేపట్టిన ఖమాన నిర్మాణం, 1 కోటి రూపాయల నగరాభివృద్ధి నిధులతో వివిధ వార్డులలో కల్వర్టుల నిర్మాణం, 50 లక్షల రూపాయలతో పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూర్ పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 50 లక్షల రూపాయలతో ఖమాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటిక ఏర్పాటులో భాగంగా 1 ఎకరం విస్తీర్ణం గల భూమిని సేకరించి 1 కోటి 20 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 250 బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, అమృత్ పథకంలో భాగంగా 30 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులు 50 శాతం పూర్తయ్యాయని, పనులు వేగవంతం చేసి ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని, చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా వీటిని వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చెన్నూర్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా 24 కోట్ల రూపాయల టిఎఫ్ఐడిసి, 4 కోట్ల రూపాయల డిఎం ఎఫ్టి,సిఎస్ఆర్ నిధులతోపాటు నగరాభివృద్ధి నిధులతో పనులు చేపట్టి చెన్నూర్ పట్టణాన్ని ఆధునికరించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, త్రాగునీటి సరఫరా కొరకు చర్యలు చేపడుతున్నామని, చెన్నూర్ పట్టణంలో 31 బోర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని కూరగాయల వీధి వ్యాపారుల కొరకు సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు కొనసాగుతున్నాయని, ఆసుపత్రికి అవసరమైన ఫర్నిచర్, పరికరాల కొరకు ఆర్డర్ చేయడం జరిగిందని, 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో చెన్నూర్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. కోటపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఆశ్రమ పాఠశాల పనులు పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధియే నా లక్ష్యం

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన...**
**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ....**



**బెజ్జంకి, జనవరి 24(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే తమ సొంత ఖర్చులతో ఎల్లమ్మ గుడి వద్ద కొత్తగా వేసిన బోర్ మోటార్ నీ ఎస్సీ సెల్ చైర్ పర్సన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.గాగిల్లపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 10 లక్షల నిధులతో కాంపౌండ్ వాల్, రేగులపల్లి, గుండారం, గూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ, వివిధ గ్రామాల్లోని సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అలాగే బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో 10 లక్షల వివో మహిళా సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ, పోతారం గ్రామంలోని మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో బెజ్జంకి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపివ్వడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుల అరెస్ట్ – నగదు మొబైల్ ఫోన్లు స్వాధీనం



**చిన్న శంకరంపేట జనవరి 24 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ అడవి ప్రాంతంలో పేకాట స్థావరంపై పాస్పోర్ట్ పోలీసులు దాడులు చేశారు, పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 8725 నగదు 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేకాట బెట్టింగ్ వల్ల కుటుంబాలు నష్టపోతున్నాయని యువత తప్పుదారులు ఎంచుకుంటున్నారని దీని ద్వారా ఆ కుటుంబం మొత్తం అప్పులపాలై రోడ్డున పడుతున్నాయని ఆయన తెలిపారు నమ్మదగిన సమాచారం మేరకు ఖాజాపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో దాడులు నిర్వహించి నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు చూపించారు, మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించడం జరిగిందని పేకాట రాయలతో పాటు వారి వద్ద నుండి నగదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని చిన్న శంకరంపేట పోలీస్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. పేకాట ఆడిన వారు నార్సింగ్ మండలం సంకాపూర్ తాండకు చెందిన వారిగా గుర్తించారు వారిలో శంకర్ నాయక్, ప్రకాష్, నేనావత్ అనిల్, బద్రు, ఉన్నట్లు తెలిపారు

# జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాలు 2026

**-భద్రత నియమ నిబంధనల పైన అవగాహన...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 24, మన వార్త ప్రతినిధి** జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాలు 2026 పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారుల పి.శంకర్ నారాయణ, భద్రత నియమ నిబంధనల పైన అవగాహన కల్పించే ఉద్దేశం తో సిద్దిపేట పట్టణం లోని క్రాంతి ,సెలెస్టియల్,ఆదర్శ , మాస్టర్ మైండ్స్,ఏవీఎం పిల్ల లతో కొత్త బస్టాండ్ నుండి అంబేత్కర్ చౌరస్తా వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు . ఈ సైకిల్ యాత్ర ను సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, జెండా ఊపి ప్రారంభించారు.ఇందులో భాగంగామోటార్వెహికిల్స్ఇన్స్పెక్టర్ పి.శంకర్ నారాయణ, మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరునిబద్ధతతోనిబంధనలు పాటించాలని విషయాన్ని తెలియ జేయుటకు పిల్లలతో సైకిల్ యాత్ర నిర్వహించామని సూచించారు. పిల్లలకు భద్రత నిబంధనలనువివరిస్తూమైనర్స్,ఎట్టి పరిస్థితిలో వాహనం నడప వద్దని, లైసెన్స్ పొందిన తరువాతనే బైక్ గానీ కారు గానీ నడపాలని లేదంటే మీ తల్లి తండ్రులు లకు జైల్ శిక్ష వేయించిన వారగుతారని సూచించారు. పిల్లలు రాత్రి సమయం లో సైకిల్ వెనుక భాగం లో రేడియం స్టికర్ అతికించిన సైకిల్ పైన ప్రయాణించడం శ్రేయస్కరం అని సూచించారు.అసిస్టెంట్ మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి సైకిల్ యాత్ర అనంతరం పిల్లలతో రహదారి భద్రత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ పి. శంకర్ నారాయణ , ఏసీపీ రవీందర్ రెడ్డి ,వన్ టౌన్ సీఐ వాసుదేవ రావు, రవాణా శాఖ ,పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు..




# ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక





**మందమర్రి, జనవరి 24 (మన వార్త ప్రతినిధి):**దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియా నుండి ఉత్తమ అధికారి, ఉత్తమ సింగరేణియన్ ల తోపాటు 10మంది ఉద్యోగులను ఎన్నుకోవడం జరిగిందని సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. ఏరియా నుండి ఉత్తమ అధికారిగా ఏరియాలోని కాసీపేట 1 గని డివై మేనేజర్ ఎం వెంకటేష్, ఉత్తమ సింగరేణియన్ గా ఏరియాలోని కేకే ఓసిపి లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న బత్తుల సత్యనారాయణ లు ఎంపికైయ్యారని తెలిపారు. వీరిని జనవరి 26న కొత్తగూడెంలోని ప్రకాష్ స్టేడియం లో నిర్వహించు సెంట్రల్ ఫంక్షన్ లో సింగరేణి సిఎండి డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా సన్మానంతో పాటు ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉత్తమ ఉద్యోగులుగా ఏరియాలోని కేకే 5 గని చెందిన ఫిట్టర్ బడుగు సంపత్ రావు, ట్రామర్ బత్తిని రామన్న, కాసీపేట 1 గనికి చెందిన కోల్ కట్టర్ లంక లక్ష్మణ్, జనరల్ అసిస్టెంట్ గొలుసుల వెంకటేష్, కాసీపేట 2 గనికి చెందిన ఎలక్ట్రీషియన్ నాడెం సతీష్ కుమార్, కోల్ కట్టర్ మేకల కుమారస్వామి, శాంతిఖని గనికి చెందిన కోల్ కట్టర్ సిహెచ్ నరసయ్య, సీనియర్ మైనింగ్ సర్దార్ మాటూరి రాజనర్సు, కేకే ఓసిపి కి చెందిన ఈపి ఆపరేటర్ కుర్రే రమేష్, కన్వేయర్ ఆపరేటర్ దుర్గం రమేష్ లు ఎంపికైయ్యారని తెలిపారు. వారిని పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ చేతుల మీదుగా చేతుల మీదుగా సన్మానంతో పాటు ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి..



**-జిల్లా కలెక్టర్ కె హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 24, మన వార్త ప్రతినిధి** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనలకు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి,అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో సంబంధితఅధికారులుముస్లిం పెద్దలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి రానున్న రంజాన్ మాస ఏర్పాట్లపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుండి మార్చి 19వ తేదీ వరకు రంజాన్ మాసం కలదని అన్నారు.రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైన మాసం అని ఈ మాసంలో ముస్లింలు నిష్ఠగా ఉపవాసాలు చేసి నమాజు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ సమయంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండాఅన్నిమున్సిపాలిటీలు గ్రామాలలో గలమసీదులు, ఈద్గాల వద్ద పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్యక్రమాలునిర్వహించాలని, చెడిపోయిన అప్రోచ్ రోడ్లను సరిచేయాలని,రాత్రిసమయంలో కూడా దైవిక కార్యక్రమాల్లో పాల్గొంటారు కాబట్టి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు సరఫరా అంతరాయం లేకుండా చేయాలని, గ్యాస్ సిలిండర్ లకు కొరత రాకుండా చూడాలని, సాయంత్రం సమయాల్లో షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని, వీధి కుక్కలు ఇక్కడ పడితే అక్కడ సంచరించకుండా వాటిని షెల్టర్ హోమ్లకు తరలించాలని, శాంతిభద్రతలకు విగాథం కలగకుండా పోలీస్ రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంగా రంజాన్ మాస ఏర్పాట్లను చేయాలని ఆశించారు. మసీదుల సమీపంలో ఏవైనా నిర్మాణంలో రహదారులు ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కుశాల్కర్, డిఆర్ఓ డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిపిఓ రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిఎం & హెచ్ ఓ ధనరాజ్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, విద్యుత్ శాఖ అధికారులు, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి వచ్చిన ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**– హుజూరాబాద్ సివిల్ జడ్జి: పద్మ సాయిశ్రీ....**

**శంకరపట్నం:జనవరి24(మనవార్త ప్రతినిధి)**జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శంకరపట్నం మండలం కేశవపట్నంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో హుజూరాబాద్ మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూరాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయిశ్రీ,సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వీణ ప్రణతి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ,,బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని,ఉన్నత చదువులతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు,పిల్లల హక్కులు మరియు రక్షణ చట్టాల గురించి విద్యార్థినులకు సవివరంగా అవగాహన కల్పించారు.స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,,చట్టాల పట్ల భయం కంటే అవగాహన ముఖ్యమని,ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 20 వార్డుల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం



**-బిజెపి రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి....**

**గజ్వేల్ జనవరి 24 మన వార్త ప్రతినిధి** బీజేపీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి అన్నారు గజ్వేల్ లో బీజేపీ సీనియర్ నాయకులు కుడిక్యాల రాములు బీజేపీ నాయకులతో కలిసి దారం గురువారెడ్డి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని మొత్తం 20 వార్డుల్లో బిజెపి అభ్యర్థులు ఎక్కువ శాతం అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. గత పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గంలో అనేక అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో సాగించిన అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 దొంగ హామీలతో ప్రజలను వంచిస్తోందని, అమలుకు సాధ్యం కాని హామీలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో చుక్కెదురవుతుందని, ఆ పార్టీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమన్నారు. రాష్ట్రంలో మరియు కేంద్రంలో బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని, గజ్వేల్ గడ్డపై కచ్చితంగా బిజెపి జెండా ఎగురుతుందన్నారు

# చందానగర్‌లో పార్కింగ్ లేని విజయ నర్సింగ్ హోమ్




**శేరిలింగంపల్లి, జనవరి 24, (మన వార్త ప్రతినిధి )**శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ పరిధిలోని ప్రముఖ విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రి స్థానిక కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులకు కారణంగా మారింది. రోజుకు 100 మందికి పైగా ఓపీ పేషెంట్లు ఆసుపత్రికి వస్తుండగా, సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.మాధవ బృందావనం అపార్ట్మెంట్స్‌తో పాటు ఫ్రెండ్స్ కాలనీ, రాజేందర్ రెడ్డి నగర్, అర్జున్ రెడ్డి కాలనీ, గిరిజ మార్వెల్స్ అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ఆసుపత్రికి వచ్చే వాహనాల కారణంగా రోజూ రోడ్లపై ట్రాఫిక్ జామ్, నడిచే వారికి ప్రమాదాలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.చికిత్స పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం, కనీసం పార్కింగ్ స్థలం కూడా లేకుండా ఆసుపత్రిని నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యావంతులమని చెప్పుకునే ఆసుపత్రి యాజమాన్యం ప్రజల ఇబ్బందులపై నిర్లక్ష్యం చూపడం వారి సంస్కారానికి నిదర్శనమా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారిపై ఆసుపత్రికి వచ్చే వాహనాలు అడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రమాదాలకు కూడా అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.ఈ విషయంపై జిహెచ్ఎంసి అధికారులు, మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పార్కింగ్ సదుపాయం లేకుండా నడుస్తున్న విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు..

# ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలి

**మంచిర్యాల, జనవరి 24 (మన వార్త ప్రతినిధి):**ఎన్నికల మేనిఫెస్టోని అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద గల పోస్ట్ ఆఫీస్ లో మేనిఫెస్టో అమలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం అమలు చేస్తామని, విద్యార్థుల ఉన్నత విద్యకు ఎలాంటి పూసికత్తులేని పది లక్షల వరకు రుణాలు అందిస్తామని, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని, అన్ని జిల్లా కేంద్రాలలో 50 కోట్లతో బీసీ భవనాలు నిర్మిస్తామని, ఐదేళ్లలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని, బీసీ ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ప్రతి లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని, ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అంటే బీసీ సమాజాన్ని నమ్మించి మోసం చేయడమే అవుతుందని అన్నారు. ఇప్పటికైనా మేనిఫెస్టోను అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య, సదానందం, రామగిరి రాజన్న చారి, చెలిమెల అంజన్న, వేముల అశోక్, కీర్తి బిక్షపతి, సంతోష్, సత్యనారాయణ, అంకం సతీష్, ఆరిందల రాజేశం, ధర్మాజీ మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా సూచనలు పాటించాలి




**-రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న....**
**-సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను....**

**బెజ్జంకి,జనవరి24(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాల్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని మోడల్ స్కూల్ ప్రాంగణంలో అర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల మీద సిద్దిపేట రూరల్ సి ఐ శ్రీను,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి భద్రతా సూచనలు పౌరులు తప్పకుండా పాటించాలనీ, వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ దరించాలని, కారు నడుపు వారు సిట్ బెల్ట్ పెట్టుకోవాలని, రోడ్డు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,మైనర్ పిల్లలు ఎలాంటి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపనివద్దని, మైనర్ వాహనం నడుపుతూ దొరికితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని,అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే అర్రైవ్ అలైవ్ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎస్సై సౌజన్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాలోత్ సంగీత,పిఈటి కనకా రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు పునాది యూత్ కాంగ్రెస్..

**-పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పని చేయాలి...**
**-వనపర్తిశాసనసభ్యులు తూడి మేఘారెడ్డి...**

**పెబ్బేరు.జనవరి24 (మన వార్త ప్రతినిధి)**యూత్ కాంగ్రెస్ నుంచి మొదలైన రాజకీయాలు చాలా పటిష్టంగా ఉంటాయని రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని వనపర్తి ఎమ్మెల్యే తూడి





మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువకులు అనుకుంటే దేనినైనా సాధించగలరని వనపర్తి జిల్లా పరిధిలోని యూత్ కాంగ్రెస్ లో ఉన్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని వారన్నారు. అవినీతిమయమైన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తుందని అలాంటి వాటిని యూత్ కాంగ్రెస్ యువకులు ఎప్పటికప్పుడు ఖండిస్తూ సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ గారిని చేసేంతవరకు నిర్విరామంగా కృషి చేయాలని అందులో యువతనే ప్రధాన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే యువకులకు సూచించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 40 మందికి పైగా సర్పంచులు యువకులేనని కాంగ్రెస్ పార్టీ యువకులకు అంత ప్రాధాన్యత ఇస్తుందని గమనించాలని వారు పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులు నెలకు మారు యూత్ సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి ఉన్న యువకులకు సర్వేల ఆధారంగా అవకాశం ఇవ్వబడుతుందని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో రైతు కూలీలతో మమేకమైపోయి గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని తీర్చడంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాల పునర్విభజన పై అవగాహన లేని కొందరు బీఆర్ఎస్ నాయకులు జిల్లాల రద్దు అంటూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని అలాంటి వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సూచించారు. బేద అభిప్రాయాలు ఎన్ని ఉన్నా అందరూ కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. విత్ ఐవైసీ యాప్ ను ఉపయోగించి మనం చేసే కార్యక్రమాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి సయ్యద్ ఖలీద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మాజీద్,వనపర్తి జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, శివాంత్ రెడ్డి,సుకన్య గారు, నియోజకవర్గంలోని ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో జాతీయ బాలికల దినోత్సవం



**శంకరపట్నం:జనవరి24(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్నేహిత గర్ల్ చైల్డ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో అడాలసెన్స్ సేఫ్టీ అండ్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్నేహిత గర్ల్ చైల్డ్ సేఫ్టీ విభాగం ఇంచార్జ్ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలకు డ్రాయింగ్,పెయింటింగ్, ఉపన్యాసాలు,పాటల పోటీలు తదితర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్ మాట్లాడుతూ,,బాలికల భద్రత కోసం అనేక చట్టాలు, హక్కులు ఉన్నప్పటికీ ప్రస్తుత సమాజంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాల పట్ల విద్యార్థినీ విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. బాలికలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు బాలికలతో కలిసి పాటలు పాడి కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని నింపారు. అలాగే తొమ్మిదో తరగతి విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు,సతీష్,శివ,శంకర్,నాగమణి,ఫర్హీన,ఎన్ రజిత,ఆర్. రజిత,వనజ,స్వప్న,రజిని,జ్యోతి, అనిత,రమణారెడ్డి,మధుకర్,పీఈటీ వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల సందర్శించిన నూతన సర్పంచ్&ఉప సర్పంచ్




**శ్రీరంగాపురం జనవరి 24 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను నూతన సర్పంచ్ మద్దిలేటి,ఉప సర్పంచ్ ఖాజ సందర్శించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దిలేటి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పాఠశాలలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. అలాగే ఉపసర్పంచ్ ఖాజ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు,విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంతపురం రాజు,దామోదర్ బాబు,సమ్రీన్ బేగం,శ్రీనివాస్,తస్లీంబేగం,చంద్రశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబాజీపేటలో పాలకవర్గ సమావేశం నిర్వహించిన సర్పంచ్ సబితా రవీందర్.....



**చిన్న శంకరంపేట జనవరి 24 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ సబితా రవీందర్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు, గ్రామంలో నిర్వహించే రోజు వారి కార్యక్రమాలతో పాటు పలు సమస్యలపై చర్చించారు, గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చే విధంగా ప్రణాళికను తయారు చేసుకున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ సబితా రవీందర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను చర్చించడం జరిగిందని సమస్యలు అన్నిటిని కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవడం జరిగిందని గ్రామ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు సహకరించాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబితా రవీందర్, ఉప సర్పంచ్ ద్యాపరాజు, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, తో పాటు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా...

**125 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల వితరణ**

**పెబ్బేరు.జనవరి 24 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండలం రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినిలకు సర్పంచ్ హేమలత



కృష్ణారెడ్డి దుస్తుల పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడుచంద్రయ్య తెలిపారు. 125 మంది విద్యార్థిని విద్యార్థులకు సమానత్వానికి ప్రతీక గా వైట్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి కృషి చేస్తానని సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి తెలిపారన్నారు. ప్రత్యేక నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు కృష్ణారెడ్డి ఆర్థిక సహాయంతో అభినందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపక బృందం తో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్. వార్డు సభ్యులు పార్వతమ్మ,రాములు, లక్ష్మి, స్థానిక నాయకులు రాజశేఖర్, వెంకటేష్,వేణు రెడ్డి, కావాలివెంకటస్వామి. గట్టయ్య,రమేష్ రెడ్డి బాలకృష్ణ రాముడు. చంద్రాస్ రెడ్డి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డు లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి



**కల్వకుర్తి జనవరి 24 మన వార్తా ప్రతినిధి**కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 20 వార్డులో విద్యుత్ స్తంభం కింద ఉన్న చెట్టు దట్టంగా పెరిగి దాని కొమ్మలు విద్యుత్ వైర్లకుకలిగిప్రమాదకమారింది. ఈ విషయం 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థికి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఇంద్రానగర్ కాలనీవాసులు వెంటనే స్పందించిన ఆయన తన సొంత డబ్బులతో జెసిబి నిపెట్టిప్రమాదంమారిన చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది. ఇంద్రనగర్ 20 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డులలో ఇలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తానని ఈరోజు హై టెన్షన్ విద్యుత్తు తీగల పైకి చెట్ల కొమ్మలు పెరిగి ఈదురు గాలులు వీచినప్పుడు విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి రాపిడిజరిగినిప్పురవ్వలుచెలరేగుతున్నాయని 20వ వార్డు ఇందిరానగర్ కాలనీవాసులు తమ దృష్టికి తీయడం జరిగిందని వెంటనే జెసిబినిపెట్టిప్రమాదకరంగామారిన చెట్ల కొమ్మలను తొలగించడం జరిగిందని అన్నారు. ఇట్టికార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ పద్మ చిన్న. మాజీ కౌన్సిలర్ చిత్తూరీ శ్రీను కరణ్. పరిశరములు. పెద్దలు రామకృష్ణ. చంద్రయ్య. వెంకటయ్య. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సర్వేను పరిశీలించిన రేంజ్ అధికారి విద్యాసాగర్...



**నార్సింగి జనవరి 24 ( మన వార్త ప్రతినిధి)** ప్రతీ నాలుగు సంవత్సరాలకు ఒక సారి జరిగే వణ్య ప్రాణుల గణన నిర్వహించడానికి అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నార్సింగి మండలం లోని వల్లూరు అటవీ ప్రాంతం లో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ (ఏ.ఐ.టి.ఈ 2026) గణన ఎఫ్.ఆర్.ఓ విద్యాసాగర్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్ సైంటిస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ విద్యా సాగర్ కార్యక్రమ వివరాలను తెలుపుతూ మూడు రోజుల వరకు (మాంసాహార జంతువులు) పులులు, చిరుత పులులు, ఖడ్గ మృగాలు, ఎలుగు బంట్లు వంటి వాటిని లెక్కిస్తామని, అటవీ శాఖ అధికారులు రోజూ ఉదయం ఆరు గంటలకు వణ్య ప్రాణుల గణన ను మొదలు పెడతామని తెలిపారు. అటవీ ప్రాంతంలో రోజుకు ఐదు కిలోమీటర్ల చొప్పున తిరిగి ఆయా జంతువుల పాద ముద్రలు, మల విసర్జన వ్యర్థాలు, చెట్ల మీద ఉన్న గోర్ల గుర్తులు, వంటి వాటి ద్వారా ఆయా జంతువులను గుర్తిస్తామని వివరించారు. మూడు రోజుల పాటు సేకరించిన వివరాలను, ఆన్లైన్ లో పొందు పరుస్తామని అన్నారు. మాంసాహార జంతువుల గణాంకం అనంతరం మూడు రోజుల పాటు అటవీ సిబ్బంది రోజుకు రెండు కిలోమీటర్ల చొప్పున అటవీ ప్రాంతంలో తిరుగుతూ కంజు, అడవి పందులు, కొండ గొర్రె, దుప్పులు వంటి శాకాహార జంతువులను లెక్కిస్తారని అన్నారు. తొలుత 400 మీటర్లు, తరువాత 800 మీటర్లు, 1,200 మీటర్లు, 1,600 మీటర్లు, 2 వేల మీటర్లు మార్కింగ్ చేసుకొని ప్రత్యక్షంగా లేదా ఆనవాళ్ల ద్వారా గుర్తించిన శాకాహార జంతువుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తారని అన్నారు. నాలుగేళ్ల క్రితం నిర్వహించిన సర్వే వివరాలతో సరి పోల్చు కొని ఏ జంతువుల సంఖ్య తగ్గాయి, పెరిగాయి అన్న వివరాలు కూడా పొందు పరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎఫ్.ఎస్.ఓ రామ్ లీలా, చత్రపతి శివాజీ కాలేజ్ వాలంటీర్ల లు పాల్గొన్నారు.

## ఇద్దరు మృతులకుటుంబాలకు అండగా ఆర్థిక సాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి.జనవరి 24 మన వార్త ప్రతినిధి**కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామం ఇద్దరు మృతుల కుటుంబాలు జంగయ్య మరియు జంగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఎల్లికట్ట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ యాకాలభీమయ్య,ఉపసర్పంచ్ బలగంకేశవులు ,కంఠంరవి,కృష్ణ,ఆంజనేయులు,బాలరెడ్డి,నత్యం,మల్లేష్,శాంతిరెడ్డి,చంద్రయ్య,చెన్నయ్య,లక్ష్మయ్య ,వెంకటయ్య,రవి,తిరుపతి,రమేష్,శిశేంద్రి,రాములు,తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు వేయించి ఉదారత చాటుకున్న రవికిరణ్



**జహీరాబాద్, జనవరి 24 (మన వార్త):** సొంత నిధులతో మంచినీటి బోరు వేయించి తన ఉదారత ప్రజా సేవా భావాన్ని ప్రకటించుకున్నాడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్తా. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని 27 వ వార్డ్ సుభాష్ గంజ్ స్టేడియం వెనుక ప్రాంతంలో మంచినీటి సమస్య ఉందని, రానున్న వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి బోరును వేయించాలని స్థానిక కాలనీ ప్రజలు నామ రవి కిరణ్ ను కోరారు. వెంటనే స్పందించిన ఆయన తన సొంత డబ్బులతో బోరు బావిని తవ్వించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, మైనార్టీ అధ్యక్షుడు గోరిమియా సికిందర్, నాయకులు నసీర్, నరేష్ రెడ్డి, నవాబ్ కలని ప్రజలు పాల్గొన్నారు. తాము కోరిన వెంటనే తమ నీటి సమస్యను తీర్చినందుకు స్థానికులు నామ రవికిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పాలన అధికారుల అసోసియేషన్....




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 24** అడిషనల్ కలెక్టర్ భాస్కరరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కరరావుని రామ పాలన అధికారుల అసోసియేషన్ టిజీఆర్ఎస్ఏ , టిజీటిఏస్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ తరపున కలిసి భాస్కర రావుకి కన్ఫామ్ ఐఏఎస్ అయినందున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి జి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి , టిజీటిఏ రాష్ట్ర మహిళ అధ్యక్షులు రాధా , టిజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కొండం వెంకట్ రెడ్డి , పల్లవి ముఖ్య నాయకులు , గ్రామ పాలనాధికారుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ దాసరి వీరన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్వంత్ , జిల్లా నాయకులు సురేష్ , ప్రకాష్ , అనిల్ సత్తయ్య , చక్రవాణి , నవత , ఉమా , మాధవరెడ్డి , మల్లేష్ , ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ గ్రామంలో గ్రామ సభ



**శంకరపట్నం:జనవరి24(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ దుర్గపు సుజాత-తిరుపతి అధ్యక్షతన శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ,,గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హైమా,గ్రామపంచాయతీ పాలవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ చేయలేని పనులను చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న ఉప్పల వెంకటేష్




**కల్వకుర్తి జనవరి 24 మనవార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలంలో పడమటితండాగ్రామపంచాయతీ పట్లావత్ లింగం సన్నాఫ్ దుదియా రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ రిటబుల్ ట్రస్ట్ ద్వారాఇండ్ల నిర్మాణంలో భాగంగా పూర్తి స్లాబ్ నిర్మాణం స్టీల్ సిమెంట్ ఇవ్వడంజరిగింది. ఈ రోజు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్ స్సిమెంట్, ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ చేయలేని పనులను ఏలాంటి అధికారం లేకున్నా తను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి ఎంతోమంది నిరుపేదలకు సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తి రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. లో వార్డ్ నెంబర్ రవికుమార్. రెండో వార్డ్ లక్ష్మి రాములు. నాణ్య లాలు బిచ్చ నాయక్. చందు. హనుమంతు. డాక్య శంకర్. రాజేందర్. తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, బలపరిచే వ్యక్తులు పన్నులు పూర్తిగా చెల్లించాలి




**-కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**మ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థిని బలపరిచే వ్యక్తులు మున్సిపాలిటీకి చెల్లవసిన పన్నులు పూర్తిగా చెల్లించి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు, బలపరిచే వ్యక్తులు ఇంటి పన్నులు, నల్ల పన్నులు, బలపరిచే వ్యక్తులకు సంబంధించిన షాపు ఉంటే ఆ షాపుకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ పూర్తిగా చెల్లించి నామినేషన్ వేయాలని, లేని పక్షంలో నామినేషన్ తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**వేములవాడ జనవరి 24 (మన వార్త )**ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..శనివారం వేములవాడ పట్టణంలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారిని అందజేశారు..వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు..వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టు వద్ద నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని తెలిపారు. మురుగు నీరు గుడి చెరువులో,మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు..ప్రజలు విజ్ఞులు, చైతన్యవంతులు అని, జరుగుతున్న పరిణామాలను గమనించి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలిచి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరిస్తేనే వేములవాడ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు

## నూతన సర్పంచ్‌కు ఘన స్వాగతం పలికిన "ఎంపిపిఎస్"






**చందుర్తి, జనవరి 24,మన వార్త.**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు శనివారం ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం కలిసి గ్రామ నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవరాజు మాట్లాడుతూ, ముందుగా ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థిని, విద్యార్థుల కు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ విద్యా వ్యవస్థ మరింత బలోపేతం చేసేలా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. విద్యా అభివృద్ధి కోసం పాఠశాల అధికారులతో కలిసి పనిచేస్తామన్నారు. అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ పరిపాలనలో విద్యాసంస్థ సహకారం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి గొర్రె పర్శరాములు,రుద్రంగి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కరీం, ఇస్మాయిల్ ,మాజీ సర్పంచ్ కోమటి రెడ్డి సత్తి రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు ఉగిలే శ్రీనివాస్ భూమాండ్ల కొమురయ్య,వార్డు సభ్యులు, అనుపాల రమ్య, వద్నల తిరుపతి, గసికంటి రాములు, అంబిరీ మంజుల, ఉగిలే లక్ష్మి, కేశవేణి రాజు, గసికంటి సంపూర్ణ,నాయకులు,పోతుగంటి రఘుపతి,గంగుల పర్శరాములు,పోవారి గణేష్, మొకానపెల్లి సంజీవ్, పోవారి మహేష్ పాల్గొన్నారు.


## 26 న సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర..



**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతాబ్ది వేడుకల సందర్భంగా వారి దివ్య సందేశాలైన అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు, ఎల్లప్పుడూ సహాయం చేయి, ఎవరిని బాధించకు అనే సూక్తులను వారి దివ్య సందేశాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పడానికి ఈ పవిత్ర రథయాత్ర రూపకల్పన చేయడం జరిగిందని జమ్మికుంట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిజేశారు. ఈ నెల 26న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పట్టణంలో రథోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ రథయాత్ర సత్యసాయి మందిరం నుండి బయలుదేరి స్రవంతి కళాశాల, వ్యవసాయ మార్కెట్ రోడ్, మెయిన్ రోడ్ బస్టాండ్ మీదుగా గాంధీ చౌరస్తా కు చేరుకుంటుంది, అక్కడ ప్రజా ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు,బాటసారిలు అందరూ స్వామి వారి దివ్య దర్శనం చేసుకున్న అనంతరం సాంస్కృతిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సమితి కన్వీనర్ తెలిపారు. అనంతరం గాంధీ చౌరస్తా నుండి రథోత్సవం కళాశాల రోడ్డు మీదుగా సత్య సాయి మందిరం కి చేరుకుంటుంది. ఈ రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకోవాలని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేంద్ర రావు..

**కరీంనగర్, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**కరీంనగర్ మార్కెట్ రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా అర్చకులు రాజేంద్ర రావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అర్చన ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలువురు కాంగ్రెస్ నేతలు, ఆలయ ధర్మకర్తలు, ఆలయ అధికారులు భక్తులు పలువురు ప్రతినిధులతో కలిసి రాజేందర్ రావు ఊరేగింపుగా వెళ్లి పాత బజార్ లోని శివాలయం నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయానికి పుట్ట బంగారం తీసుకొచ్చారు. శివాలయంలో రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్ట బంగారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమాల్లో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యులు అంజన్ కుమార్ ఆలయ అధికారులు ఆలయ ధర్మకర్తలు పలువురు నేతలు మహిళలు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో పూజా సామాగ్రి అమ్మకానికి

# టెండర్ ప్రకటన

**వేములవాడ జనవరి 24 (మన వార్త)**అగ్రహారం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ హనుమాన్ దేవాలయం పరిధిలో భక్తులకు అవసరమైన టెంకాయలు, దీక్ష సామాగ్రి, పూజా సామాగ్రి అమ్మకానికి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో టెండర్ ప్రకటన విడుదలైంది. 2026 సంవత్సరానికి సంబంధించి దేవాలయ ప్రాంగణంలో పూజా సామాగ్రి విక్రయ హక్కుల కోసం ఆసక్తి గల అర్హులైన వ్యక్తులు / వ్యాపారులు టెండర్‌లో పాల్గొనవచ్చని ఆలయ కమిటీ తెలిపింది. ఈ టెండర్‌కు పాల్గొనే వ్యక్తులు ఏడు లక్షల రూపాయలు డిపాజిట్ చేసి టెండర్లు పాల్గొనాలని ఆలయ కమిటీ తెలియజేశారు. ఇట్టి టెండర్ తేదీ. 03. 02. 2026 రోజున నిర్వహించబడును అని ఆలయ కమిటీ తెలియజేశారు. ఆసక్తి గల వారు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ప్రభుత్వ విప్ కు లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానం...



**-అందజేసిన ఆలయ అధికారులు అర్చకులు...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 24**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అను సందనమైన పాత గుట్ట దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవ ఆహ్వాన మహోత్సవం-2026 కు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యకి ఆలయ సప్రదాయ పద్ధతిలో అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పండితులు , వేద పండితులు బీర్ల అయిలయ్యకు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేసి , ప్రజాసేవలో , రాజకీయ జీవితంలో ఇంకా మరింత ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని , భగవంతుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాతగుట్ట బ్రహ్మోత్సవాలు భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన మహోత్సవమని , ఈ పర్వదినాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు.

## ప్రమాద రహిత డ్రైవర్ గా మొదటి స్థానంలో నిలిచిన బేడిగ మహేశ్వర్




**శంకరపట్నం:జనవరి24(మనవార్త ప్రతినిధి)** జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవాలు 2026 సందర్భంగా కరీంనగర్-1డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న శంకరపట్నం మండలం నల్లవెంకయ్యపల్లి గ్రామానికి చెందిన బేడిగ మహేశ్వర్ ప్రమాద రహిత డ్రైవర్ గా మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,రీజినల్ మేనేజర్ బి.రాజు చేతుల మీదుగా మహేశ్వర్ అవార్డు అందుకున్నారు. మహేశ్వర్ ను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు



**సిద్దిపేట జిల్లా జనవరి 24, మన వార్త ప్రతినిధి**లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన 39 మైనర్లపై ఛార్జ్‌షీట్ నమోదు చేసి, నేడు వాళ్ల ని కోర్టులో హాజరుపరుచగా, కేసును విచారించిన మెజిస్ట్రేట్ గారు నిబంధనలు ఉల్లంఘించిన 39 మైనర్లకు వినూత్న శిక్షను విధించారు. సిద్దిపేటలోని కోమటి చెరువు పరిసరాల్లో మొక్కలు నాటాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మెజిస్ట్రేట్ ఆదేశించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినందుకు గాను, తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి రూ. 5,000/- చొప్పున భారీ జరిమానా విధించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తల్లిదండ్రులను సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## వార్డులలో 11వ వార్డు కీలకం..

**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**గత నలభై సంవత్సరాలుగా రాని రిజర్వేషన్ జమ్మికుంట లోని 11 వార్డు కు బీ సి వర్గానికి రావడం విశేషం. ఎప్పుడు ఎస్సి వర్గానికి రిజర్వేషన్ రావడం పరిపాటి. జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీ లోని 11 వార్డుకు బీసీ రిజర్వేషన్ రావడంతో అసలు బీసి కి రాదని నిర్ధారించుకున్న బీసీలకు అంతులేని సంతోషం కలిగింది. కలసిరావడంతో పలు పార్టీల నుండి అభ్యర్థులు పదుల సంఖ్యలో పోటీకి సిద్ధమవుతున్నారు. కలసి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఎవరు తగ్గేదిలేదని బిస్మించుకున్నారు. పార్టి టికెట్ కోసం ముఖ్య నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎవ్వరికీ పార్టి టికెట్ ఇవ్వాలో పార్టీల పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. మిగితా వార్డులలో పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆయా పార్టీలకు సంబందించిన టికెట్ కోసం ఆశిస్తున్నారు. పార్టీకి వెన్నంటి ఉండి, పార్టి జండా మోసి బుజాలు కాయలు కాసిన తమకు కాదని జై కొట్టిన వారికి పార్టి టికెట్ ఇస్తే పార్టి నుండి తొలగి పోవడానికి సిద్ధంగా వున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎవ్వరు ఏపార్టీలో వుంటున్నారో తెలియక ప్రజలు అయోమయంలో పడుతున్నారు. ఎన్నికలు ఏవైనా సరే పార్టీలు మరాల్సిందే, మార్పులోనే మజా ఉ ంటుంది అన్నట్లు తయారైంది. జండా మోసిన వారికా ..జై కొట్టిన వారికా టికెట్ ఇస్తారో చూడాలి.

## జనసేన పార్టీ కండువా కప్పుకున్న పలువురు కీలక నేతలు...

**-స్థానిక ఎలక్షన్లలో మా సత్తా చాటుతాం...**
**-స్థానిక అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతాం...**

**కరీంనగర్, జనవరి 24(మనవార్త)**ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీలో పలువురు కీలక నేతల చేరికతో కొత్త రాజకీయ అధ్యాయానికి తెరపడనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ఆర్.కే. సాగర్ ఆధ్వర్యంలో బోళ్ల కార్తీక్ జనసేన పార్టీలో అధికారికంగా చేరడం జరిగింది . ఈ చేరికతో జిల్లాలో ఉన్నత రాజకీయ సమీకరణాలు కదలికలోకి వచ్చాయని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజాసేవే ధ్యేయంగా అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానానికి ఆకర్షితుడై జనసేన గూటికి చేరిన బోళ్ల కార్తీక్ నిర్ణయం ఇప్పటివరకు కొనసాగిన అధికార రాజకీయాలకు బలమైన ప్రత్యామ్నాయంగా మారుతున్న జనసేన ప్రస్థానానికి మరో బలమైన ముద్రగా నిలువనుండి. యువతలో బలమైన ప్రభావం కలిగిన నాయకుడి చేరికతో పార్టీ బలం గణనీయంగా పెరిగిందన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఆర్.కే. సాగర్ మాట్లాడుతూ,ప్రజల్లో నిలకడగా పనిచేసే నాయకులు ఒకొక్కరుగా జనసేన వైపు రావడం శుభ సూచకమని, ఇది ఎవరి వ్యూహం కాదు ప్రజల కోరుకునే మార్పుకు నాంది అని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇకపై రాజకీయాలు పాత పద్ధతుల్లో సాగవు అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బోళ్ల కార్తీక్ మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజల గౌరవం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడుతున్న జనసేనలో ఉండటమే నా బాధ్యత అన్నారు. ఇది మాటలతో కాదు ఒ పని చేసి చూపిస్తాను అన్నారు. ఈ స్థానిక మున్సిపల్ ఎలక్షన్లలో మా సత్తా చాటుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం తో పార్టీలో కొత్త జోష్ నెలకొంది. ఈ చేరికతో రానున్న రోజుల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ వాతావరణం పూర్తిగా మారనుందని, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు సైతం ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతారని అన్నారు.



## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి..

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి:**మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ లో జరగబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రదేశాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ జాతర పనులు రెండు రోజులలో మొత్తం పూర్తి కావాలని, జాతర ఏర్పాట్లలో జేసీబీ, బ్లేడ్ వాహనంతో ఏపుగా పెరిగిన అనవసర మొక్కలను తొలగించినట్లు తెలిపారు. మిగిత పనులు పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్ కుమార్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం లతో పలువురు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు కు రిజర్వేషన్ అనుకులించక పోవడంతో వార్డు ప్రజల ఆవేదన...




**-ఏ వార్డు నుండి పోటీచేసిన గెలిపించు కుంటామన్న స్థానిక ప్రజలు...**
**-ప్రజల మనసు గెలిచిన నాయకుడు రావికంటి రాజు...**

**జమ్మికుంట, జనవరి 24(మనవార్త)**జమ్మికుంలో విచిత్ర సంఘటన తారసపడుతుంది. రాష్టం మొత్తం ఎన్నికల సందడిలో భాగంగా నాయకులు ప్రజల చుట్టూ తిరుగుతుంటే జమ్మికుంటలో మాత్రం 29వ వార్డు మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు కు రిజర్వేషన్ అనుకులించక పోవడంతో వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తుండటంతో మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు పై స్థానిక ప్రజల కు ఉన్న అభిమానం బహిరంగంగా కనపడుతుంది. వార్డు ప్రజలు మాట్లాడుతూ రాజన్న మా ఇంటిలో సభ్యుడిగా ఉ న్నారు. మా కష్ట, సుఖాల్లో మమ్మల్ని ఎన్నడూ వీడని గొప్ప వ్యక్తి అని అన్నారు. మేము ప్రస్తుతం సైతం మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు బలపరిచిన వ్యక్తి కే మేము ఓటు వేస్తామని చెప్పటం విశేషం. ఈ 29 వ వార్డు ను చూస్తుంటే ప్రజలకు సేవ చేస్తే నాయకులను ప్రజలు గుండెలో పెట్టు కుంటారని తెలుస్తుంది. మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు ఈ సారి ఎక్కడి నుండి పోటి చేసిన మేము గెలిపించు కుంటామని స్థానిక ప్రజలు చెప్పుతున్నారు.


గతంలో చేసిన అభివృద్ధి ఫోటో..


## 24 వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో ప్రజాసేవ బాటలో అరికిల్ల స్రవంతి...




**-అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా...**
**-గురువు ఆశీస్సులతో ప్రజాసేవ బాటలోకి అరికిల్ల స్రవంతి...**

**జమ్మికుంట, జనవరి 24(మనవార్త)**జమ్మికుంటలో అరికిల్ల స్రవంతి జనసమితి ఉద్యమం నుంచి కౌన్సిలర్ గమ్యం వైపు స్ఫూర్తిదాయక ప్రయాణం. తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆశయాలతో అరికిల్ల స్రవంతి తన రాజకీయ ప్రయాణంలో మరో కీలక అడుగు వేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తన రాజకీయ గురువు ప్రొఫెసర్ కోదండరాంను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ జనసమితి పార్టీ ఆవిర్భావం నుంచే స్రవంతి పార్టీకి వెన్నెముకలా నిలిచిందని అన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ప్రారంభమైన ఆమె ప్రయాణం జిల్లా,రాష్ట్ర స్థాయిలో అనేక ఉద్యమాల్లో పాల్గొంటూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిందని ప్రశంసించారు. ప్రజా సమస్యలపై నిబద్ధత, పోరాట స్ఫూర్తి, ఉద్యమ అనుభవమే ఆమె బలం అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో స్రవంతి కౌన్సిలర్‌గా గెలిచి ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఆమె రాజకీయ జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గురువుగా హృదయపూర్వకంగా దీవించారు. గురువు ఆశీస్సులు, జమ్మికుంట 24 వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో స్రవంతి ప్రజాసేవ బాటలో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా అరికిల్ల స్రవంతి మాట్లాడుతూ వార్డు ప్రజలు మంచి మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. మీ ఇంటి ఆడపడుచుగా దీవించండి అన్నారు.

## ఒకే ప్లాన్ ఇద్దరికి ఎయిర్‌టెల్ ఫ్యామిలీ ప్లాన్‌తో భారీ లాభాలు!




**హైదరాబాద్** ఒకే ప్లాన్‌తో ఇద్దరు వినియోగదారులు ఉపయోగించుకునే సౌకర్యాన్ని ఎయిర్‌టెల్ అందిస్తోంది. ఇన్ఫినిటీ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ పేరుతో అందుబాటులో ఉన్న ఈ ప్లాన్ ధర 699గా నిర్ణయించారు. రెండు సిమ్‌లకు ఒకే బిల్లు రావడం వల్ల నిర్వహణ సులభంగా ఉంటుంది. తరచూ రీచార్జ్ చేయాల్సిన అవసరం లేకుండా నెలకు ఒకసారి మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. ఈ ప్లాన్‌లో రెండు నంబర్లకు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాలింగ్ సౌకర్యం ఉంటుంది. రోజుకు 100 సందేశాలు పంపుకునే అవకాశం కూడా కల్పించారు. ప్రధాన వినియోగదారునికి 75 జీబీ వేగవంతమైన డేటా లభిస్తుంది. ద్వితీయ వినియోగదారునికి 30 జీబీ డేటా అందుతుంది. అదనంగా అపరిమిత 5జీ డేటా సదుపాయం కూడా ఉంటుంది. అయితే నెలకు గరిష్టంగా 300 జీబీ వరకు మాత్రమే వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌తో వినోదం మరియు నిల్వ సదుపాయాలు కూడా అందిస్తున్నారు. 6 నెలల పాటు అమెజాన్ ప్రైమ్ సభ్యత్వం, ఒక సంవత్సరం పాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సభ్యత్వం, 6 నెలల పాటు 100 జీబీ క్లౌడ్ నిల్వ లభిస్తుంది. అలాగే ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ప్లే ప్రీమియం, ఉచిత హలో ట్యూన్స్, మోసాల గుర్తింపు, స్పామ్ హెచ్చరికలు వంటి సదుపాయాలు కూడా ఉంటాయి. ఈ ఫ్యామిలీ ప్లాన్ ముఖ్యంగా దంపతులు లేదా చిన్న కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఒకే బిల్లు కావాలనుకునేవారు, ఎక్కువ కాలింగ్ మరియు డేటా వినియోగించే వారు, వినోద సదుపాయాలు కోరుకునే వారికి ఈ ప్లాన్ మంచి ఎంపికగా నిలుస్తోంది.

# ‘ది రాజా సాబ్’ ఎఫెక్ట్..



**హైదరాబాద్** ప్రభాస్ హీరోగా తెరకెక్కిన భారీ చిత్రం ‘ది రాజా సాబ్’ విడుదలైన తొలి రోజు నుంచే మిశ్రమ స్పందనను ఎదుర్కొంటోంది. కథ, కథనం ప్రేక్షకులను పూర్తిగా సంతృప్తిపరచలేకపోవడంతో దర్శకుడు మారుతి పనితీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ కంటెంట్ ఆశించిన స్థాయిలో లేదన్న అభిప్రాయం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వినిపిస్తోంది. ఈ విమర్శలు క్రమంగా ట్రోలింగ్‌గా మారి ఇప్పుడు వ్యక్తిగత వేధింపుల దశకు చేరడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ కొండాపూర్‌లో మారుతి నివాసం ఉన్న విల్లా వద్ద ఇటీవల అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. మారుతి పేరుతో పెద్ద ఎత్తున ఆహార సరఫరా ఆర్డర్లు రావడం, మందుల దుకాణాలకు సంబంధించిన ఆర్డర్లు కూడా చేరడంతో భద్రతా సిబ్బంది గందరగోళానికి గురయ్యారు. ఒక్కరోజులోనే వందల సంఖ్యలో డెలివరీ సిబ్బంది రావడంతో పరిస్థితి అదుపు తప్పినట్లు తెలుస్తోంది. విచారణ చేయగా తాను ఎలాంటి ఆర్డర్లు పెట్టలేదని మారుతి స్పష్టం చేశారు. దీంతో ఇది కావాలనే చేసిన వేధింపులుగా నిర్ధారణ అయ్యింది. ఇకపై తన పేరుతో వచ్చే ఏ ఆర్డర్‌నైనా లోపలికి అనుమతించవద్దని ఆయన భద్రతా సిబ్బందికి సూచనలు ఇచ్చినట్లు సమాచారం. సినిమా ఫలితంపై అభిప్రాయం వ్యక్తం చేయడం వేరు, వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టడం సరైంది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వివాదానికి కారణం గతంలో మారుతి చేసిన ఒక వ్యాఖ్యేనన్న చర్చ కూడా సాగుతోంది. సినిమా విడుదలకు ముందు జరిగిన కార్యక్రమంలో అభిమానులు అసంతృప్తి చెందితే తన ఇంటికే రావచ్చని సరదాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సమస్యగా మారినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్రానికి సృజనాత్మక నిర్మాతగా వ్యవహరించిన ఎస్‌కేఎన్ కూడా ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్నారు. తప్పుడు ఖాతాల ద్వారా అవమానిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన సైబర్ నేర విభాగాన్ని ఆశ్రయించారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# దేశభక్తి జ్వాలగా ‘మాతృభూమి’..



**ముంబై** బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం నుంచి దేశభక్తిని రగిలించే ‘మాతృభూమి’ పాట విడుదలైంది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాన్ని గుర్తు చేస్తూ రూపొందిన ఈ గీతం శ్రోతల హృదయాలను కదిలిస్తోంది. లడఖ్ ప్రాంతంలో జరిగిన సైనిక ఘర్షణల నేపథ్యంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సల్మాన్ ఒక ధైర్యవంతమైన సైనిక అధికారి పాత్రలో కనిపించనున్నాడు. ఈ పాటకు హృదయాన్ని తాకే సంగీతం అందించగా ప్రముఖ గాయకులు తమ గాత్రంతో ప్రాణం పోశారు. దేశం పట్ల ఉన్న ప్రేమ, సరిహద్దుల్లో పోరాడే జవాన్ల త్యాగం, వారి కుటుంబాల బాధను ప్రతిబింబించేలా పదాలు రూపుదిద్దుకున్నాయి. పాట విడుదలైన కొద్ది సమయంలోనే ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన లభిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఈ గీతం విస్తృతంగా పంచుకుంటూ భావోద్వేగ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. సల్మాన్ సరసన చిత్రాంగద సింగ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. దేశభక్తి భావాలను మరింత బలంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో దర్శకుడు ఈ కథను మలిచారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుండగా ఇప్పటికే పాటతో అంచనాలు మరింత పెరిగాయి. దేశప్రేమను మరోసారి గుర్తు చేసే ఈ చిత్రం ప్రేక్షకులను ఉత్కంఠతో ఎదురుచూసేలా చేస్తోంది.

# పెళ్లిరద్దుపైఆరోపణలు ప్రతిఆరోపణలు..




**ముంబయి,** భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గతంలో ప్రకటించిన వివాహం రద్దుకు సంబంధించి తాజాగా వెలుగులోకి వచ్చిన వ్యాఖ్యలు సోషల్ మీడియాతో పాటు జాతీయ స్థాయిలో కలకలం రేపుతున్నాయి. ఈ అంశంలో ఆమె స్నేహితుడిగా చెప్పుకుంటున్న నటుడు విద్యాన్ మానే చేసిన వ్యాఖ్యలు, అదే సమయంలో పలాశ్ ముచ్చల్ తరఫు న్యాయవాది చేసిన ఖండనలు పరస్పర విరుద్ధంగా ఉండటంతో వివాదం మరింత ముదిరింది. విద్యాన్ మానే ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, వివాహ వేడుకల రోజునే అనూహ్య ఘటన జరిగిందని ఆరోపించారు. తన మాటల్లో చెప్పాలంటే, పెళ్లి రోజున పలాశ్ ముచ్చల్ మరో యువతితో ఉన్నాడని, ఆ దృశ్యం అక్కడున్న వారికి షాక్‌కు గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటననే వివాహం రద్దుకు ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాదు, సినిమా పెట్టుబడుల పేరుతో తనను రూ.40 లక్షలు మోసం చేశారంటూ మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కూడా వెల్లడించారు. విద్యాన్ మానే తన వాదనలో, తాను చిన్ననాటి నుంచి స్మృతి మంధాన కుటుంబానికి సన్నిహితుడినని, ఆ పరిచయం ద్వారానే పలాశ్ ముచ్చల్‌ను కలిసినట్లు చెప్పారు. వివాహం అనంతరం పలాశ్ సాంగ్లీలో స్థిరపడతాడని భావించానని, కానీ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వెలుగులోకి రావడంతో, గతంలో వివాహ వాయిదాకు కుటుంబ అనారోగ్య కారణాలేనన్న అధికారిక ప్రకటనలపై మళ్లీ చర్చ మొదలైంది. ఈ వ్యవహారంపై పలాశ్ ముచ్చల్ తరఫున న్యాయవాది శ్రేయాంశ్ మిథారే తీవ్రంగా స్పందించారు. విద్యాన్ మానే చేసిన ఆరోపణలను పూర్తిగా ఖండిస్తూ, అవన్నీ ఆధారరహితమైనవని స్పష్టం చేశారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు ఇచ్చినట్లు ఎలాంటి బ్యాంక్ లావాదేవీలు, చెక్కులు లేదా పత్రాలు లేవని ఆయన పేర్కొన్నారు. అలాగే, మరో యువతితో కలిసి పట్టుబడ్డారన్న ఆరోపణలకు కూడా ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. పెళ్లి రద్దు అనంతరం ఇలాంటి వ్యాఖ్యలు రావడం అనుమానాస్పదమని న్యాయవాది వ్యాఖ్యానించారు. విద్యాన్ మానే ఎవరో తమకు వ్యక్తిగతంగా తెలియదని, స్మృతి తండ్రి శ్రీనివాస్ ద్వారా మాత్రమే పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఈ అంశంపై మీడియా ట్రయల్ కాకుండా, న్యాయస్థానంలోనే స్పష్టత తీసుకుంటామని పలాశ్ ముచ్చల్ తరఫు న్యాయవాది తేల్చిచెప్పారు. ఇదిలా ఉండగా, ఈ వివాదంపై స్మృతి మంధాన గానీ, ఆమె కుటుంబం గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. గతంలో వివాహ వాయిదాకు కుటుంబ సభ్యుల అనారోగ్యమే కారణమని మాత్రమే వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతున్న ఆరోపణలు□ప్రతిఆరోపణలు వ్యక్తిగత వ్యాఖ్యల స్థాయిలోనే ఉన్నాయని, చట్టపరమైన విచారణ తర్వాతే వాస్తవాలు తేలే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. క్రీడాకారుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన అంశాలు ప్రజా చర్చగా మారడంపై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు న్యాయ ప్రక్రియకు అవకాశం ఇవ్వాలని కోరుతుండగా, మరోవైపు నిర్ధారణ కాని ఆరోపణలపై ప్రచారం సరికాదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యవహారం ఎటు దారితీస్తుందన్నది రానున్న రోజుల్లో చట్టపరమైన పరిణామాలపై ఆధారపడి ఉండనుంది.

# టీ20 ప్రపంచకప్ సంచలనం



**హైదరాబాద్,** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. 2026 టీ20 ప్రపంచకప్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, భద్రతా కారణాల దృష్ట్యా భారత్‌లో ఆడలేమని పంతం పట్టిన బంగ్లాదేశ్‌పై ఐసీసీ వేటు వేసింది. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి చేర్చుతూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇది ఆ దేశ క్రికెట్ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపనుంది. కేవలం ఈ టోర్నీ నుండే కాకుండా, భవిష్యత్తులో జరిగే మెగా ఈవెంట్ల క్వాలిఫికేషన్ ప్రక్రియలో కూడా బంగ్లాదేశ్ చిక్కుల్లో పడే అవకాశం ఉంది. రాజకీయ ఉద్రిక్తతల సాకుతో క్రీడలను అడ్డుపెట్టుకోవద్దని ఐసీసీ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. టెన్నిస్ ప్రపంచంలో నోవాక్ జకోవిచ్ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడో రౌండ్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన వాన్ డి జాండ్‌షుల్ప్‌ను ఓడించడం ద్వారా, గ్రాండ్‌స్లామ్ చరిత్రలో 400 మ్యాచ్‌లు గెలిచిన తొలి క్రీడాకారుడిగా జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. 38 ఏళ్ల వయసులోనూ అదే పట్టుదలతో ఆడుతున్న ఈ సెర్బియా దిగ్గజం, మెల్బోర్న్ పార్క్‌లో తన 102వ విజయాన్ని నమోదు చేసి రోజర్ ఫెదరర్ రికార్డును సమం చేశాడు. టెన్నిస్‌పై తనకున్న ‘అడిక్షన్‘ తనను ముందుకు నడిపిస్తోందని మ్యాచ్ అనంతరం జకోవిచ్ వ్యాఖ్యానించాడు.ఏఅయితే మెల్బోర్న్‌లో విపరీతమైన ఎండల కారణంగా ఆస్ట్రేలియన్ ఓపెన్ మ్యాచ్‌లకు అంతరాయం కలిగింది. తీవ్రమైన వేడి కారణంగా నిర్వాహకులు ‘ఎక్స్‌ట్రీమ్ హీట్ పాలసీ‘ని అమలు చేసి, అవుట్‌డోర్ కోర్టుల్లో మ్యాచ్‌లను తాత్కాలికంగా నిలిపివేశారు. డిఫెండింగ్ ఛాంపియన్ యానిక్ సినర్ ఎండ తీవ్రతకు కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు, కానీ రూఫ్ మూసివేసిన తర్వాత కోలుకుని నాలుగో రౌండ్‌కు చేరుకున్నాడు. ఇదే సమయంలో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన నవోమి ఒసాకా గాయం కారణంగా టోర్నీ నుండి అర్ధాంతరంగా వైదొలుగుతున్నట్లు ప్రకటించడం ఆమె అభిమానులను నిరాశకు గురిచేసింది.ఏమహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గుజరాత్ జయంట్స్ తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. వడోదరలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌ను 45 పరుగుల తేడాతో ఓడించి పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానానికి చేరుకుంది. ఇక ఐపీఎల్ 2026 కోసం క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనీ అప్పుడే సన్నద్ధత మొదలుపెట్టాడు. జార్ఖండ్ క్రికెట్ అసోసియేషన్ నెట్స్‌లో ధోనీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బ్యాడ్మింటన్‌లోనూ భారత్‌కు శుభవార్త అందింది, ఇండోనేషియా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు పీవీ సింధు, లక్ష్యసేన్ దూసుకెళ్లారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com